DD9 వార్త
తెలుగు దినపత్రిక
04-09-2025



## శోభాయాత్రకు ఏర్పాట్లు..
## 30 వేల మందితో బందోబస్తు

మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



## అతడి ద్వారానే
## సెటిల్‌మెంట్లు చేసిన సంతోష్

బీఆర్‌ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్‌ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు.

# తగ్గేదే లే

## కథనానికి కవితక్కా సై

- తండ్రి చర్యకు దీటైన ప్రతి చర్య..
- టిఆర్ఎస్ ముఖాన కొట్టినట్లు ఎమ్మెల్సీ కి రాజీనామా
- పార్టీ సభ్యత్వానికి గుడ్ బై.. భజన బ్యాచ్ కి ఇచ్చి పడేసింది
- మితిమీరిన విమర్శకుల చెంప చెల్లుమనిపించింది
- హరీష్ సంతోష్ రావులపై ఆరోపణల పరంపర
- వారిళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ వచ్చినట్లు కాదు
- ఆ ఇద్దరినీ ఎద్దేవా చేస్తూ కవిత వ్యాఖ్యలు





బిఆర్ఎస్ నుండి సస్పెన్షన్ వేటుపడ్డ కవిత ఆ విషయాన్ని పెద్దగా సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు,క్రమశిక్షణారాహిత్యం పేరుతో పార్టీకి నష్టం జరుగుతోందనే నెపంతో కేసిఆర్ కవిత పై సస్పెన్షన్ చర్యకు పాల్పడితే అందుకు ప్రతి చర్యగా ఆయన కుమార్తె సైతం దీటైన సమాధానమే ఇచ్చింది. గులాబీ పార్టీ నుండి తనకు సంక్రమించిన ఎమ్మెల్సీ పదవిని తృణప్రాయంగా విడిచిపెట్టింది, పార్టీ సభ్యత్వానికి సైతం రాజీనామా చేసి తండ్రికి తానేమి తీసి(కో)పోలేదని నిరూపించుకుంది. కవిత పై సస్పెన్షన్ వేటును ఏదో అద్భుతమైన చర్యగా భావించిన గులాబీ టీంకు గూబగుయ్యిమనేలా కేసీఆర్ కుమార్తె ఇచ్చిన సమాధానం ఇప్పుడు సంచలనంగా మారింది.

డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో



# తగ్గేదే లే

## కథనానికి కవితక్కా సై

బిఆర్ఎస్ మాటలు కోటలు దాటేలోపు, ఆ పార్టీ నాయకుల మాడు పగిలేలా...కవిత ఇచ్చిన కౌంటర్కు గులాబీ శ్రేణుల గూబ గుయ్యి మనిపించింది. కవితపై సస్పెన్షన్ వేటు వేసిన వెంటనే,ఆ పార్టీ నేతలు కెసిఆర్ ను కీర్తించే పనిలో పడ్డారు.రాజకీయాల్లో కెసిఆర్ నిబద్ధతకు ఇదో పెద్ద నిదర్శనం,అని తప్పు చేస్తే కన్న కూతురుని కూడా అయన క్షమించలేదంటూ..... పతాక స్థాయిలో ప్రశంసలు కురిపించే పనిలో పడ్డారు, సొంత కూతురిని పార్టీ నుండి గెంటేసిన పరిస్థితుల మధ్య మనోవ్యథతో ఉన్న కెసిఆర్ పరిస్థితిని అంచనా వేయకుండానే,పాపం బిఆర్ఎస్ నేతలు భజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎబ్బట్టుగానే అనిపించింది. సస్పెన్షన్ వార్త భాహిర్గతం కాగానే బిఆర్ఎస్ ప్రముఖులు ఏవో ఆదేశాలు ఇచ్చినట్టుగానే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రముఖులు ముఖ్యంగా మహిళా నాయకులు కవిత పట్ల అత్యంత కర్కాసమైన రితిలో కాయ్యానికి కాలు దువ్వినట్లుగానే విమర్శలు మొదలెట్టేసారు. కవిత పార్టీ నేతగా ఉన్నప్పుడు మంత్రుల స్థాయిలో ఉండి కూడా ఒంగి ఒంగి దండాలు పెట్టిన మహిళా నాయకురాళ్లు,ఆమెను పార్టీ నుండి సస్పెండ్ చేయగానే శత్రువు మాదిరిగా విమర్శలు గుప్పించడం విశేషం.బిఆర్ఎస్ నాయకులు కవిత పై తీవ్ర స్థాయిలో నోరు జారడం, ప్లెక్సీ లు తొలిగించడం,కవిత ప్లెక్సీ లను తగలబెట్టడం,వెనుక హరీష్ రావు కెటిఆర్ ల లోపాకారి సూచనలు ఉన్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒ యుట్యూబ్ ఛానల్ లో కవితను ఉద్దేశించి చేసిన మంచం పొత్తు వ్యాఖ్యలపై కవిత పార్టీ లో ఉన్నప్పుడికి మద్దతు ప్రకటించని బిఆర్ఎస్ నేతలు,మహిళా నాయకురాళ్లు, ఇప్పుడు ఆమె పై విరుచుకుపడడం చూస్తుంటే పార్టీ నుండి కవితను దూరం చేసేందుకు ఎప్పటినుండో కుట్రలు మొదలైనట్టుగానే అనిపిస్తుంది. కవిత చర్యలు కారణంగా పార్టీ కి నష్టం అనే అంశాన్ని పరిగణలోకి తీసికుని కెసిఆర్ ఆమెను సస్పెండ్ చేసినట్లు చెప్తున్నారు. అయితే సస్పెన్షన్ వేటు పై వార్త బహిర్గతమైన కొద్దీ గంటల్లోనే ఆమెను టార్గెట్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు విమర్శలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం కవిత పార్టీ లో లేకున్నప్పటికి కెసిఆర్ కుమార్తె గా ఆమెకంటూ ఒక విలువ ఉంటుంది.

**కవితను పార్టీ నుండి సస్పెండ్ చేసే క్షణంలో,కెసిఆర్ ఖచ్చితంగా మనోవేదనకు గుర్రై ఉంటారు. కవిత విషయంలో జరిగిన వ్యవహారంలో ఇప్పటికి అయన మానసి కంగా బాధపడుతూనే ఉంటారు. ఇన్నీ నిగూఢమైన అంశాలు ఉన్నప్పటికి అవన్నీ పట్టించు కోకుండా దొరికిందే ఛాన్స్ అన్నట్టుగా అమె పై విరుచుకు పడడం వెనుక కవిత చెప్పే దయ్యాల పాత్ర ఉన్నట్లుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.**

### మీ బిక్ష నాకు అక్కర్లేదు

బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్,కవిత విషయంలో తీసుకున్న నిర్ణయానికి,ఆమె కూడా దీటైన సమాధానమే ఇచ్చింది.పార్టీ సభ్యత్వంతో పాటు, తరపున వచ్చిన ఎమ్మెల్సీ పదవిని సైతం, తునప్రాయంగా వదిలేసి,తానేమి తక్కువ కాదనే, ధీటైన సమాధానం బిఆర్ఎస్ పార్టీ ముఖం మీద కొట్టినట్లుగా ఇచ్చేసింది. ఈ చర్య బిఆర్ఎస్ భజన బ్యాచ్ కి చెంపపెట్టు లా మారిందనే చెప్పొచ్చు.. కవితను విపరీతంగా విమర్శించి కేటీఆర్ హరీష్ రావుల మెప్పును పొందాలనే తాపత్రయంతో,శృతి మించి విమర్శలు చేసిన మహిళా నేతలకు కవిత ఇచ్చిన సమాధానం తో దిమ్మతిరిగి నట్లయింది.

